క్లుప్తంగా

ఉత్సాహంగా 'మా నమ్మకం నువ్వే జగన్'



కుమ్మరవీధిలో సంక్షేమ పథకాల కరపత్రం అందిస్తున్న దశమంతుల మాణిక్యాలరావు

డాబాగార్డెన్స్: జీవీఎంసీ 30వ వార్డు కుమ్మర వీధి, మైనార్టీ ప్రాంతాల్లో బుధవారం 'మా నమ్మకం నువ్వే జగన్' కార్యక్రమం ఉత్సాహంగా సాగింది. వైఎస్సార్‌సీపీ వార్డు నాయకుడు దశమంతుల మాణిక్యాలరావు నేతృత్వంలో పార్టీ కార్యకర్తలు, క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు గడపగడపకు వెళ్లి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరించారు. రాబోయే ఎన్నికల్లో వైఎస్ జగన్‌ను మరోసారి ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జేసీఎస్ క్లస్టర్ ఇన్‌చార్జి కోన శంకర్, వాకర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎర్రబెల్లి ప్రభాకరరావు, మైనార్టీ సెల్ ప్రెసిడెంట్ నబీ, గౌస్, కోడూరు రూప, దశమంతుల రామలక్ష్మి, పిల్లా బాలు, తదితరులు పాల్గొన్నారు.

ఎరుకుమాంబకు జలాభిషేకం



జలాభిషేకం అనంతరం ప్రత్యేక అలంకరణలో అమ్మవారు

సీతమ్మధార : దొండపర్తిలో కొలువుదీరిన శ్రీ ఎరుకుమాంబ అమ్మవారికి బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం ఆలయ ఈవో రమాబాయి పంచామృతాభిషేకంతో పాటు పూజలు చేశారు. అనంతరం అమ్మవారికి భక్తుల స్వహస్తాలతో జలాభిషేకం నిర్వహించారు. అర్చకుడు శ్రీనివాస్ భక్తుల గోత్ర నామాలతో విశేష పూజలు జరిపారు. అనంతరం భక్తులకు ప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

చిన్నారులకు వ్యాధి నిరోధక టీకాలు



చిన్నారులకు టీకాలు వేస్తున్న ఆరోగ్య సిబ్బంది

అల్లిపురం: ప్రతీ నెల చిన్నారులకు వ్యాధి నిరోధక టీకాలు వేసే కార్యక్రమంలో భాగంగా బుధవారం కుమ్మరవీధి సచివాలయంలో ఏఎన్‌ఎం సుభాషిణి, ఆశ వర్కర్ పి.పార్వతి డీపీటీ బూస్టర్ డోస్, పోలియో, గొంతెడ దగ్గు, హెపటైటిస్ బి తదితర వ్యాక్సిన్లు అందజేశారు. అవసరమైన వారికి మందులు అందజేశారు. కార్యక్రమంలో టెలికాం అడ్వయిజరీ కమిటీ సభ్యుడు పాల శ్రీహరిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

వేజ్ రివిజన్ చేయాలని సమ్మె

డాబాగార్డెన్స్: డిమాండ్ల పరిష్కారం కోరుతూ ఎల్ఐసీ ఉద్యోగులు మంగళవారం ఒక రోజు సమ్మె నిర్వహించారు. ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్, ఎల్ఐసీ క్లాస్ - 1 ఎంప్లాయిస్ ఫెడరేషన్, నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ ఇన్సూరెన్స్ ఫీల్డ్ వర్కర్స్ ఆఫ్ ఇండియా సంయుక్త ఆధ్వర్యంలో డివిజన్ కార్యాలయం వద్ద ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఆయా యూనియన్ల నాయకులు మాట్లాడుతూ ఎల్ఐసీ ఉద్యోగులకు వెంటనే వేతన సవరణ చర్చలు ప్రారంభించాలని, 2022 ఆగస్టు నుంచి వేజ్ రివిజన్ వెంటనే చేయాలని డిమాండ్ చేశారు. ఎన్‌పీఎస్‌లో ఉన్న ఉద్యోగులకు యాజమాన్య వాటా 10 నుంచి 14 శాతం చేయాలని, రిక్రూట్‌మెంట్ నిర్వహించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జి.వరప్రసాద్, వై.వెంకటరావు, కె.మోహన్ రావు, మూర్తి పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష.. ఓ వరం

- 27వ వార్డులో శిబిరానికి విశేష స్పందన
- 137 మందికి వైద్య పరీక్షలు



మందులు అందిస్తున్న వైద్యాధికారి శ్రావణి, వైఎస్సార్‌సీపీ 27వ వార్డు అధ్యక్షుడు సర్వేశ్వరరెడ్డి



జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరానికి వచ్చిన ప్రజలు



నేత్ర పరీక్షలు చేస్తున్న వైద్యురాలు ఎస్.అరుణ

సీతమ్మధార : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష.. ప్రజలకు ఓ వరమని వైఎస్సార్‌సీపీ 27వ వార్డు అధ్యక్షుడు, ఎరుకుమాంబ ఆలయ ట్రస్ట్ చైర్మన్ నీలాపు సర్వేశ్వరరెడ్డి అన్నారు. జీవీఎంసీ 27వ వార్డు అమర్‌నగర్‌లోని 140 సచివాలయం పరిధిలో బుధవారం ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరానికి విశేష స్పందన లభించింది. 137 మందికి ఉచిత వైద్య పరీక్షలు చేశారు. అవసరమైన వారికి మందులు అందజేశారు. ఈ సందర్భంగా నీలాపు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల సంపూర్ణ ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఇప్పటి వరకు ఏ ప్రభుత్వం చేయని విధంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పాలన సాగిస్తున్నారన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. మెడికల్ ఆఫీసర్ శ్రావణి మాట్లాడుతూ ఈ శిబిరంలో ఏడు రకాల పరీక్షలు, 172 రకాల మందులు అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఈఎన్‌టీ డాక్టర్ స్రవంతి, చర్మ వ్యాధి నిపుణురాలు రమ్యకృష్ణ, ఆప్తాలమిక్ ఎస్.అరుణ, సచివాలయం సిబ్బంది ఎం.శ్రీనివాస్, డి.కరుణాకర్‌రెడ్డి, బి.గౌరి, పార్టీ వార్డు నాయకులు బి.నాగరాజు, కె.మధు, ఆర్.పార్వతి, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య సురక్ష సేవలు బాగున్నాయి..



ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలన్న లక్ష్యంతో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలు ఏర్పాటు చేస్తున్నారు. వ్యాధి నిర్ధారణ పరీక్ష చేసి ఉచితంగా మందులు అందజేశారు. వయస్సుతో పని లేకుండా సురక్ష శిబిరాల ద్వారా ఎంతో మందికి లబ్ధి చేకూరుతుంది. ఇటువంటి కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన సీఎం వైఎస్ జగన్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు.

– గుజ్జు ఈశ్వరి, అమర్‌నగర్, 27వ వార్డు

ఉచిత వైద్య సేవలు భేష్



జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాల్లో అందుతున్న సేవలు బాగున్నాయి. ఎంతో మందికి రూపాయి ఖర్చు లేకుండా మెరుగైన వైద్య పరీక్షలు, మందులు అందించడం అభినందనీయం. అవసరమైతే ఉన్నత వైద్యం కోసం పెద్దాస్పత్రికి రిఫర్ చేస్తుండడం పేదలకు ఊరటనిస్తోంది.

– శకుంతల, అమర్‌నగర్, 27వ వార్డు

పింఛన్లు పంపిణీ



పింఛన్ నగదు అందిస్తున్న కార్పొరేటర్ విల్లూరి భాస్కరరావు

జగదాంబ: జీవీఎంసీ 35వ వార్డులో కార్పొరేటర్ విల్లూరి భాస్కరరావు పింఛన్ల నగదు పంపిణీ చేశారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం కొత్తగా మంజూరు చేసిన 115 ఫించన్లను బుధవారం వార్డులోని మున్సిపల్ స్టేడియం వద్ద లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేదల ప్రభుత్వం జగనన్న ప్రభుత్వమన్నారు. దేశంలోనే అత్యంత ఎక్కువ సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం పింఛన్ నగదు రూ.3 వేలకు పెంచి, పేదవాళ్ల ఇంటికి జగనన్న పెద్దకొడుకుగా నిలిచారన్నారు. జగనన్న రుణం తీర్చుకునేందుకు అందరం కలిసి మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకునే సమయం ఆసన్నమైందన్నారు. కార్యక్రమంలో జీవీఎంసీ జోన్ – 4 ఏపీడీ పుణ్యవతి, కంటిపల్లి వరలక్ష్మి, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉత్సాహంగా హిందీ కవి సమ్మేళనం



సభలో ప్రసంగిస్తున్న సౌరభ్ ప్రసాద్

మహారాణిపేట: ప్రపంచ హిందీ దినోత్సవాల్లో భాగంగా బుధవారం నగర రాజ భాష కార్యాన్వయ సమితి విశాఖపట్నం ఆధ్వర్యంలో భారతీయ మత్స్య పరిశోధన సంస్థ (ఎఫ్‌ఎస్‌ఐ) కార్యాలయంలో హిందీ కవి సమ్మేళనం నిర్వహించారు. ఫిషింగ్ హార్బర్ రోడ్డులో ఉన్న భారతీయ మత్స్య పరిశోధన సంస్థ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమానికి భారతీయ మత్స్య పరిశోధన సంస్థ ముఖ్య అధికారి డి.భామిరెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఈస్టు కోస్టు రైల్వే వాల్తేర్ డివిజన్ మేనేజర్ సౌరభ్ ప్రసాద్ మాట్లాడుతూ ప్రపంచ నలుమూలల విస్తరించిన రాజభాష హిందీ విశిష్టతను వివరించారు. కార్యక్రమంలో టీవోఎల్ఐసీ ఉపాధ్యక్షులు మనోజ్‌కుమార్ సాహూ, సీఐఎఫ్‌టీ సైంటిస్ట్ ఇన్‌చార్జి డాక్టర్ యు.శ్రీధర్, వివిధ కేంద్ర కార్యాలయాల అధికారులు, డాక్టర్ వీఎస్ ప్రభుత్వ కృష్ణ కాలేజీ అధికారులు పాల్గొన్నారు. భారతీయ మత్స్య పరిశోధన సంస్థ అధికారులు, సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. వివిధ కేంద్ర కార్యాలయాలు, నగరంలోని కవులు, కవయిత్రులు ఉత్సాహంగా పాల్గొని తమ కవితలతో శ్రోతలను ఆకట్టుకున్నారు.

హుషారుగా 'ఆడుదాం ఆంధ్ర' పోటీలు



ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో ఇరుజట్ల క్రీడాకారులు

అల్లిపురం: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 'ఆడుదాం ఆంధ్ర' పోటీలు హుషారుగా జరుగుతున్నాయి. పాతనగరం ఇందిరా ప్రియదర్శిని మున్సిపల్ స్టేడియంలో బుధవారం నిర్వహించిన క్రికెట్ మ్యాచ్‌లో 33వ వార్డు కుమ్మరవీధి సచివాలయం జట్టు, 39వ వార్డు చిలకపేట సచివాలయం జట్టు పాల్గొన్నాయి. ఇరు జట్లను పాల శ్రీహరిరెడ్డి, అడ్మిన్‌లు ఎండీ రియాజ్ ఖాన్, అర్జున్, అమినిటీస్ సెక్రటరీ పి.లక్ష్మి, వెల్ఫేర్ సెక్రటరీ పి.చిరంజీవి, ప్లానింగ్ సెక్రటరీ ఎస్.సాయి శంకర్, ఎడ్యుకేషన్ సెక్రటరీ సుభాన్ పరిచయం చేసుకున్నారు. పోటీలో చిలకపేట జట్టు విజయం సాధించింది.

ఘనంగా విశ్వహిందీ దినోత్సవం



వేడుకల్లో అధ్యాపకులు, విద్యార్థులు

కంచరపాలెం: జీవీఎంసీ 41వ వార్డు జ్ఞానాపురం సెయింట్ జోసెఫ్ మహిళా కళాశాలలో బుధవారం కళాశాల హిందీ ఆచార్యులు డాక్టర్ పీకే జయలక్ష్మి నేతృత్వంలో విశ్వహిందీ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా తమిళనాడు కేంద్రీయ విశ్వవిద్యాలయ హిందీ ఆచార్య ఎస్‌వీఎస్‌ఎస్ నారాయణరాజు పాల్గొని వేడుకలు ప్రారంభించారు. ఈ సందర్భంగా నారాయణరాజు మాట్లాడుతూ హిందీని విశ్వభాషగా కోరుకుంటూ ప్రపంచ వ్యాప్తంగా 2006 జనవరి 10న అంతర్జాతీయ హిందీ దినోత్సవంగా జరుపుకుంటున్నామన్నారు. దేశంలోనే కాకుండా విదేశాల్లో సైతం మన సంస్కృతి పట్ల మక్కువ చూపిస్తున్నారని, హిందీ అత్యంత సులభమైన, సరళమైన భాష అన్నారు. అనంతరం ప్రతిభ సంచిక ఆవిష్కరించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిస్టర్ షైజీ, డాక్టర్ దీప్తి తదితరులు పాల్గొన్నారు.

'కార్మికుల సమస్యలు పట్టని ఉక్కు యాజమాన్యం'

ఉక్కునగరం: స్టీల్‌ప్లాంట్ కార్మికుల సమస్యలపై యాజమాన్యం బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తోందని స్టీల్ సిటూ గౌరవాధ్యక్షుడు జె.అయోధ్యరామ్ విమర్శించారు. కార్మికుల డిమాండ్లపై యూనియన్ ఆధ్వర్యంలో ఉక్కు అడ్మిన్ కార్యాలయం వద్ద బుధవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్టీల్‌ప్లాంట్‌కు పోటీదారుగా ఉన్న జిందాల్‌తో ఒప్పందం చేసుకోవడం వల్ల స్టీల్‌ప్లాంట్ ప్రతిష్టకు భంగం కలుగుతుందన్నారు. ఈ అంశంపై కలుగుతున్న అనుమానాలను నివృత్తి చేయకుండా పెంచే విధంగా యాజమాన్యం వ్యవహరిస్తోందన్నారు. ఈ ఒప్పందాన్ని రద్దు చేసి సెయిల్‌తో ఒప్పందం చేసుకోవాలన్నారు. యూనియన్ ప్రధాన కార్యదర్శి యు.రామస్వామి మాట్లాడుతూ ఉక్కు కార్మికులకు ఎన్‌జేసీఎస్ ఒప్పందంలో ఉన్న క్లాజులను తొలగించి వేతన సవరణ చేయాలన్నారు. కార్యక్రమంలో అధ్యక్షుడు వై.టి.దాస్, మిత్రపక్షాల నాయకులు డి.వి.రమణారెడ్డి, సురేష్‌బాబు, సన్యాసిరావు తదితరులు పాల్గొన్నారు.

వేంకటేశ్వరమెట్ట నివాసుల సమస్య పరిష్కరిస్తా

- ముఖ్యమంత్రి కార్యదర్శి ధనుంజయ రెడ్డి



ముఖ్యమంత్రి కార్యదర్శి ధనుంజయరెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్న ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ, ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్

అల్లిపురం: వేంకటేశ్వరమెట్ట నివాసుల సమస్య పరిష్కరిస్తానని ముఖ్యమంత్రి కార్యదర్శి ధనుంజయ రెడ్డి హామీ ఇచ్చారని ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ తెలిపారు. ముఖ్యమంత్రి కార్యదర్శి ధనుంజయరెడ్డి జన్మదినం సందర్భంగా ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్, ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ బుధవారం మర్యాద పూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. వెంకటేశ్వరమెట్ట నివాసుల సమస్య పరిష్కారానికి పలుమార్లు విజయవాడ వెళ్లి ప్రయత్నాలు కొనసాగిస్తున్నానని ఎమ్మెల్యే తెలిపారు. అందరికీ న్యాయం చేసే వరకు పోరాటం కొనసాగిస్తానని ఆయన స్పష్టం చేశారు.

యువతకు స్ఫూర్తిప్రదాత వివేకానందుడు



స్వామి వివేకానంద చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సభ్యులు

మహారాణిపేట: నెహ్రూ యువ కేంద్రం, శ్రీ గాయత్రి వెల్ఫేర్ కల్చరల్ యూత్ అకాడమీ, రూపాకుల విశాలాక్షి చారిటబుల్ ట్రస్టు సంయుక్త నిర్వహణలో ప్రకృతి చికిత్సాలయంలో స్వామి వివేకానంద జయంతి బుధవారం నిర్వహించారు. ముందుగా వివేకానందుని చిత్రపటానికి డాక్టర్ శ్రీలక్ష్మి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారతావనిలో 65 శాతం పైగా యువత ఉన్నారన్నారు. వారందరికీ వివేకానందుడు స్ఫూర్తి ప్రదాత అని కొనియాడారు. అనంతరం పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డాక్టర్ లక్ష్మీనారాయణ, జాతీయ అవార్డు గ్రహీత రూపాకుల రవికుమార్, క్షీరాబ్ధి దు తి, వై.సత్యనారాయణ, యువ మోర్చా ప్రతినిధి గేదెల శ్రీహరి, రాము, త్రివేణి, మంగ, రమణ, కొండమ్మ, బంగారమ్మ, వెంకట లక్ష్మి, వై.లక్ష్మి, రాజేశ్వరి, అన్నపూర్ణ, రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా క్రీడా పోటీలు

గోపాలపట్నం: ఆడుదాం ఆంధ్రా పోటీల్లో పలువురు క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. గోపాలపట్నం జిల్లా పరిషత్ పాఠశాలలో బాడ్మింటన్, వాలీబాల్ పోటీలు నిర్వహించారు. 89వ వార్డు చంద్రనగర్ మైదానంలో క్రికెట్ పోటీలు జరిగాయి. పీడీలు కోచ్‌లు వ్యవహరించారు. జోన్ కమిషనర్ మల్లయ్య నాయుడు గోపాలపట్నంలో జరుగుతున్న క్రీడలను పరిశీలించారు. కార్యక్రమంలో ఏఈ వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

వైభవంగా నిత్యకల్యాణం

సింహాచలం: శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామికి బుధవారం నిత్యకల్యాణం వైభవంగా జరిగింది. ఆలయ కల్యాణ మండపంలోని వేదికపై స్వామివారి ఉత్సవమూర్తులు గోవిందరాజస్వామి, శ్రీదేవి,భూదేవిలను అధిష్టింపజేశారు. విష్వక్సేనపూజ, పుణ్యాహవచనం, కంకణధారణ, సంకల్పం, యజ్ఞోపవీతం, జీలకర్రబెల్లం, మాంగల్యధారణ,తలంబ్రాలు ఘట్టాలతో కల్యాణం కమనీయంగా నిర్వహించారు. ఉభయదాతలకు అక్షింతలు, ప్రసాదం, శేషవస్త్రాలు అందజేశారు.

నేటితో ముగియనున్న మార్గశిర మాసోత్సవాలు

- నేడు మహాన్నదాన కార్యక్రమం, సహస్ర ఘటాభిషేకం
- కనకమహాలక్ష్మి సన్నిధిలో విశేష పూజలు



అష్టదళ పద్మారాధనలో సిరులతల్లి

డాబాగార్డెన్స్: ఉత్తరాంధ్ర కల్పవల్లి, ఆంధ్రుల ఆరాధ్య దైవం కనకమహాలక్ష్మి మార్గశిర మాసోత్సవాలు గురువారంతో ముగియనున్నాయి. ముగింపు ఉత్సవాల్లో భాగంగా టౌన్‌కొత్తరోడ్డు జగన్నాథ స్వామి ఆలయం వద్ద 20 వేల మంది భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నారు. సాయంత్రం 4 గంటల నుంచి అమ్మవారికి సహస్ర ఘటాభిషేకం చేపట్టనున్నారు. ఈ సందర్భంగా సాయంత్రం 4 నుంచి రాత్రి 7 గంటల వరకు దర్శనాలు నిలిపివేయనున్నారు.

29వ రోజు పూజలు

మార్గశిర మాసోత్సవాలు సందర్భంగా బుధవారం 29వ రోజు అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు. ఉదయం 5 నుంచి 6 గంటల వరకు పంచామృతాభిషేకం, అమ్మవారికి సహస్రనామార్చన, 6 నుంచి 11 గంటల వరకు సర్వదర్శనం, 11.30 నుంచి 12 గంటల వరకు అమ్మవారికి పంచామృతాభిషేకం, మధ్యాహ్నం 12 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు సర్వదర్శనం, 6 నుంచి 7 గంటల వరకు విశేష పంచామృతాభిషేకం, అష్టోత్తర నామార్చన పూజ చేశారు. అమ్మవారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు.

త్రికాల పంచామృతాభిషేక సేవలో..

అమ్మవారి త్రికాల పంచామృతాభిషేక సేవలో పలువురు ఉభయదాతలు పాల్గొని తరించారు. మార్గశిర గురువారాల్లో త్రికాల పంచామృతాభిషేక సేవలో పాల్గొన దలిచే భక్తులు రూ.7,500, గురువారం మినహా మిగతా రోజుల్లో రూ.2,500 పూజా రుసుం చెల్లించాలి. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, టౌన్‌కొత్తరోడ్డు బ్రాంచి, అకౌంట్ నెంబరు 060810011006691, ఐఎఫ్ఎస్‌సీ కోడ్ యూబీఐఎన్0806081 పేరిట చెల్లించాలి. ఆన్‌లైన్ ద్వారా ట్రాన్స్‌ఫర్ చేసిన భక్తులు ట్రాన్సక్షన్ వివరాలు, పూజ జరిపించాల్సిన వారి పేరు, గోత్రనామాలు, పూర్తి చిరునామా, వాట్సప్ నంబరు 89855 15989కు పంపవచ్చు. మధ్యాహ్నం జగన్నాథస్వామి ఆలయంలో 2,500 మంది భక్తులకు అన్నసమారాధన నిర్వహించారు. సాయంత్రం ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో కె.శిరీష, సహాయ కార్యనిర్వహణాధికారి కె.తిరుమలేశ్వరరావు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఎర్నిమాంబ హుండీ ఆదాయం రూ.15 లక్షలు



డబ్బులు లెక్కిస్తున్న సిబ్బంది, పర్యవేక్షిస్తున్న అధికారులు

కంచరపాలెం: జీవీఎంసీ 41వ వార్డు జ్ఞానాపురంలోని ఎర్నిమాంబ అమ్మవారి ఆలయంలో బుధవారం దేవదాయ ధర్మదాయ శాఖ సిబ్బంది, శ్రీహరి స్వచ్ఛంద సేవకులు హుండీల లెక్కింపు నిర్వహించారు. 48 రోజులకు అమ్మవారి దర్శనాలకు సంబంధించిన హుండీల ఆదాయం రూ.15,02,020 లు వచ్చినట్లు ఈవో డి.వి.ఎస్.సురేష్‌బాబా తెలిపారు. సహాయ కమిషనర్, దేవదాయ ధర్మదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ పి.శేఖర్‌బాబు పర్యవేక్షణలో హుండీల ఆదాయం లెక్కించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకుడు పులఖండం శ్రీకాంత్‌శర్మ, ఆలయ పూజారమ్మ వాసుపల్లి విజయమ్మ, సిబ్బంది ప్రసాద్, రామకృష్ణ, కంచరపాలెం పోలీస్ సిబ్బంది, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా రిటైర్డ్ పోలీస్ ఆఫీసర్స్ అసోసియేషన్ వార్షికోత్సవం



సన్మాన గ్రహీతలతో ఏసీపీ మోహన్‌రావు

అల్లిపురం: రిటైర్డ్ పోలీస్ ఆఫీసర్స్ అసోసియేషన్ 10వ వార్షికోత్సవం బుధవారం సూర్యాబాగ్ పోలీస్ కల్యాణ మండపంలో ఘనంగా నిర్వహించా రు. కార్ ఏసీపీ మోహన్‌కుమార్ పాల్గొని అసోసియేషన్‌లో రిటైరై పదిహేను సంవత్సరాలైన రిటైర్డ్ డీఎస్పీ సీహెచ్.అప్పలనరసమ్మ, ఏఎస్ఐ బి.సత్యారావు, ఎస్ఐ ఎస్.సంజీవరావు, ఆర్ఎస్ఐ ఎం.మోహన్‌రావు, ఎస్ఐ ఎస్‌వీ రమణ, ఎస్ఐ ఎస్.సత్యనారాయణను ఆయన సత్కరించారు. అనంతరం కార్ ఏసీపీ మోహన్ కుమార్ మాట్లాడుతూ రిటైర్‌మెంట్ అనేది ఉద్యోగానికి మాత్రమేనని మనసుకు కాదన్నారు. చక్కగా సమయానికి భోజనం చేస్తూ తగిన వ్యాయామం చేస్తూ సంపూర్ణ ఆరోగ్యంగా జీవించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో రిటైర్డ్ పోలీసు ఉద్యోగులు పాల్గొన్నారు.

ఫైలేరియా వ్యాప్తి నివారణే లక్ష్యం



కొబ్బరితోటలో రక్త నమూనాలు సేకరిస్తున్న సిబ్బంది

అల్లిపురం: కొబ్బరితోటలో ఫైలేరియా వ్యాప్తి నివారణకు జిల్లా మలేరియా డిపార్టమెంట్ సబ్ యూనిట్ ఆఫీసర్ నగేష్ పట్నాయక్ ఆధ్వర్యంలో బుధవారం రాత్రి నైట్ బ్లడ్ స్మియర్ కలక్షన్ క్యాంప్ నిర్వహించారు. కొబ్బరితోట – 1 సచివాలయం పరిధిలో సాయంత్రం 6 గంటల నుంచి రాత్రి 10 వరకు సుమారు 300 మంది నుంచి రక్త నమూనాలు సేకరించినట్లు నగేష్ తెలిపారు. ఫైలేరియా వ్యాధిగ్రస్తుల నుంచి ఇతరులకు వ్యాధి సోకకుండా ముందస్తుగా చర్యలు తీసుకునేందుకు ఈ పరీక్షలు ఉపయోగపడతాయని తెలిపారు. కార్యక్రమంలో ఏఎన్ఎం డి.సత్యవతి, సుభాషిణి, వలంటీర్ జి.విజయలక్ష్మి, కన్వీనర్ దూడ అప్పారావు, ఆశ వర్కర్స్ వి.శ్రీదేవి, ఎస్.ఆశాజ్యోతి, సీహెచ్.దుర్గ, పి.లక్ష్మి, పి.నాగలక్ష్మి, హెల్త్ అసిస్టెంట్స్, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

న్యాయవాదుల నిరసన



జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన తెలుపుతున్న న్యాయవాదులు

అల్లిపురం: భూ యాజమాన్య హక్కుల చట్టాన్ని పూర్తిగా రద్దు చేయాలని కోరుతూ నగరంలో విశాఖ బార్ అసోసియేషన్, స్టీరింగ్ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం న్యాయవాదులు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ మేరకు జిల్లా కోర్టు వద్ద నుంచి కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం వారు జాయింట్ కలెక్టర్ కేఎస్ విశ్వనాథన్‌కు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు చింతపల్లి రాంబాబు, కార్యదర్శి పైలా శ్రీనివాసరావు, ఉపాధ్యక్షురాలు లత, సీనియర్ న్యాయవాదులు, స్టీరింగ్ కమిటీ సభ్యులు బీవీ రామాంజనేయులు తదితరులు పాల్గొని వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ చట్టం అమలు జరిగితే కబ్జాదారులు, కార్పొరేట్లు, దోపిడీదారులు, రాజకీయ నాయకులు, అధికారుల సహకారంతో భూములు చేతులు మారుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ చట్టాన్ని రద్దు చేసే వరకు నిరసనలు కొనసాగుతాయని తెలిపారు. ఈ సందర్భంగా న్యాయవాదులు కలెక్టరేట్ వద్ద బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు.

ఠాకూర్‌తో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు గొంప భేటీ



పార్టీ ఇన్‌చార్జ్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన గొంప

డాబాగార్డెన్స్: రాష్ట్ర కాంగ్రెస్ ఇన్‌చార్జ్ మాణిక్యం ఠాకూర్‌తో విశాఖ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గొంప గోవిందరాజు బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు. జిల్లాలో పార్టీ పరిస్థితి, రాబోవు ఎన్నికలకు సంబంధించి చర్చించారు. పార్టీ పూర్వ వైభవానికి కృషి చేస్తానని గొంప చెప్పారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి వజ్జిపర్తి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.